E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 128 (కాంప్లిమెంటరీ కాపీ) 7-3 - 2024 పేజీలు : 12

Digital Edition




హైదరాబాద్ :వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ఫ్లాట్ ఫారం రైతు నేస్తం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చించి వాటికి పరిష్కారం దిశగా సూచనలు ఇస్తారన్నారు. 2లో



## మోదీతో సందేశ ఖాళీ బాధితుల భేటి

కోల్ కతా :దేశంలోని తొలి మెట్రో వాటర్ టన్నెల్ రైలు మార్గాన్ని ప్రారంభించందుకు కోల్ కతా వచ్చిన ప్రధాని మోడీని నేడు సందేశ్‌ఖాలీ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా తమకు ఎదురైన సమస్యలను ప్రధానికి చెప్పుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.



## వెలిగొండ టన్నెల్స్ జాతికి అంకితం చేసిన జగన్

వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్ధాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్‌ను నేడు జగన్ జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు.

మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్ట్ నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది" అని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో మెట్ట ప్రాంతాలకు 4 లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వివరాలు 2లో



## 18 నుంచి టెన్త్ ఎగ్జామ్స్ స్కూళ్లకు చేరిన హాల్ టిక్కెట్స్

- ఆన్ లైన్‌లోనూ అందుబాటులో
- రాత పరీక్షకు 5.08 లక్షల మంది విద్యార్థులు
- 2676 ఎగ్జామ్ సెంటర్స్ ..
- అయిదు నిమిషాలు గ్రేస్ టైమ్
- నిమిషం నిబంధన సడలింపు

తెలంగాణలో పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు రేపు విడుదల కానున్నాయి. ఈ నెల 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రింటెడ్ హాల్ టికెట్లను స్కూళ్లకు అధికారులు పంపించారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : గవర్నర్..

హైదరాబాద్ : మహిళా దినోత్సవం అనేది ఒక్క రోజు కాదని, ప్రతిరోజు మహిళలని గౌరవించాలన్నారు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని బిట్స్ పిలాని కళాశాలలో జరిగిన వీ ఫర్ యూ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను గవర్నర్ సన్మానించారు. వివరాలు 2లో

## దూర ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త

హైదరాబాద్: సుదూర ప్రాంతాలకు వెళ్లేవారికి టీఎస్ఆర్టీసీ శుభవార్త తెలిపింది.




2లో



## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో తాను శాయశక్తులా కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 2లో

## రాష్ట్రం కోసం సీఎం రేవంత్ రెడ్డి...
## ప్రధాని మోదీని కలిస్తే తప్పేమిటి?: బండి సంజయ్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలన్న బండి సంజయ్
- భవిష్యత్తులోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే పంథాను కొనసాగించాలని సూచన
- కాంగ్రెస్‌తో పొత్తు ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన బీజేపీ నేత
- ఓ గ్రామంలో కల్లు తాగిన బండి సంజయ్... వీడియో పోస్ట్

తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే తప్పేమిటని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ లోక్ సభ పరిధిలోని కేశవపట్నంలో ఆయన ప్రజాహిత యాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలన్నారు. భవిష్యత్తులోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే పంథాను కొనసాగించాలని సూచించారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీ పొత్తు వార్తలపై స్పందించారు. పొత్తు ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.



## రైతు నేస్తం ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. రూ.97 కోట్లతో ప్రాజెక్టు అమలు చేస్తామన్నారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. దీని కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 4.07 కోట్లు విడుదల చేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ఫ్లాట్ ఫారం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చించి వాటికి పరిష్కారం దిశగా సూచనలు ఇస్తారన్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్ లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవచ్చన్నారు. తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందని సీఎం తెలిపారు.




## రాష్ట్రం కోసం సీఎం రేవంత్ రెడ్డి... ప్రధాని మోదీని కలిస్తే తప్పేమిటి?: బండి సంజయ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలన్న బండి సంజయ్
భవిష్యత్తులోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే పంథాను కొనసాగించాలని సూచన
కాంగ్రెస్‌తో పొత్తు ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన బీజేపీ నేత
ఓ గ్రామంలో కల్లు తాగిన బండి సంజయ్... వీడియో పోస్ట్

తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే తప్పేమిటని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ లోక్ సభ పరిధిలోని కేశవపట్నంలో ఆయన ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలన్నారు. భవిష్యత్తులోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే పంథాను కొనసాగించాలని సూచించారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీ పొత్తు వార్తలపై స్పందించారు. పొత్తు ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

### కల్లు తాగిన బండి సంజయ్

తన ప్రజాహిత యాత్రలో ఓ గ్రామంలో ఓ గౌడన్న కల్లు పోస్తే బండి సంజయ్ తాగారు. ఆ గౌడన్నను ఆప్యాయంగా పలకరించారు. ఇందుకు సంబంధించిన వీడియోను బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కల్లు పోసిన మీ ఆప్యాయత... కళ్ల నిండా పొంగిన ప్రేమ... జీవితమంతా మరువలేనిది... గౌడన్నల గుండెలో నాకున్న స్థానం కాపాడుకుంటా... కడదాకా కృతజ్ఞతతో ఉంటా...' అని ట్వీట్ చేశారు.

## వెలిగొండ టన్నెల్స్ జాతికి అంకితం చేసిన జగన్

వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్‌ను నేడు జగన్ జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు.

మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్ట్ నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది" అని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో మెట్ట ప్రాంతాలకు 4 లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.

**ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడం దేవుడి స్క్రిప్ట్ ..**

ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లా, కడప జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత, కరువు పీడిత మెట్ట ప్రాంత ప్రజలను, వారి దాహార్తిని తీరుస్తూ సాగు నీరు కూడా అందించే గొప్ప కార్యక్రమం ఈ ప్రాజెక్టు అని చెప్పారు. ఈ పూల వెంకటసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును అప్పట్లో తన తండ్రి వైఎస్ఆర్ శంకుస్థాపన చేసి మొదలు పెడితే ఈరోజు ఆయన కొడుకుగా రెండు టన్నెళ్లను పూర్తి చేయడం అదృష్టమని అన్నారు.

**15 లక్షల మందికి తాగునీరు**

%ఒక్కో టన్నెల్ దాదాపు 18 కి.మీ. పైచిలుకు ఉన్న ఈ 2 టన్నెళ్లను ఆయన కొడుకే పూర్తి చేయడంచ ఆ కొడుకే జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్టే అన్నారు. ప్రకాశం జిల్లాలోని 23 మండలాలు, నెల్లూరు జిల్లాలోని 5 మండలాలు, కడప జిల్లాలోని 2 మండలాలు కలిపి మొత్తంగా 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగునీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి పరిష్కారం కోసమే రెండు సొరంగాలు పూర్తి చేశామన్నారు. దాదాపు 3 వేల క్యూసెక్కులతో మొదటి టన్నెల్ పూర్తి చేశామని, . 8,500 క్యూసెక్కుల కెపాసిటీతో రెండో టన్నెల్ పూర్తయిందని చెప్పారు. శ్రీశైలంలో 840 అడుగులు దాటిన వెంటనే రోజుకో టీఎంసీ నీటిని ఈ రెండు సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు పంపుతామన్నారు..

# తప్పనిసరిగా గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం..

తప్పనిసరిగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీలో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద లబ్ధిదారులకు జీరో బిల్లులను మంత్రి అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ొా% ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ మల్చుర్, డీఈ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : గవర్నర్..

హైదరాబాద్ : మహిళా దినోత్సవం అనేది ఒక్క రోజు కాదని, ప్రతిరోజు మహిళలని గౌరవించాలన్నారు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని బిట్స్ పిలాని కళాశాలలో జరిగిన వీ ఫర్ యూ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ%ొా% మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను గవర్నర్ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్, బాలీవుడ్ నటి, మోటివేషనల్ స్పీకర్ తానాజ్ ఇరానీ, ఫ్యాషన్ డిజైనర్ సోషలిస్ట్, ఫిట్‌నెస్ అండ్ కాన్షియస్ లివింగ్ ఇన్‌ఫ్లుయెన్సర్ శిల్పా రెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబుతో పవన్ భేటీ :హస్తినకు వెళ్లాలని నిర్ణయం .

**రెండో జాబితాపై కసరత్తు**
**బీజేపీతో పొత్తుపై సుదీర్ఘ చర్చలు**
**కమలనాథులతో చర్చలు జరపాలని నిర్ణయం**
**రెండు మూడు రోజుల్లో ఢిల్లీకి పయనం**
**ఇప్పటికే ఢిల్లీకి చేని బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరీ**
**ఏపీలో పొత్తులపై నివేదిక.. పార్టీ పెద్దలకు అందజేత**
**ఇవ్వాలే ఓ క్లారిటీ రానుందని ఢిల్లీ వర్గాల నుంచి టాక్**


టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ బుధవారం భేటీ అయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్‌కు చంద్రబాబు సాదరపూర్వక స్వాగతం పలికారు.. అనంతరం వీరిద్దరు మలివిడత అభ్యర్థుల ఎంపిక సహా.. వివిధ అంశాలపై దాదాపు గంటన్నర పాటు చర్చించారు. భవిష్యత్‌లో ఉమ్మడిగా నిర్వహించబోయే సభలలో ప్రతిపాదనలు ఒకరికొకరు అందించుకున్నారు.

**రెండు మూడు రోజుల్లో ఢిల్లీకి..**

ఇదిలా ఉంటే బీజేపీతో పొత్తు విషయంలో ఇక ఫైనల్ చేయాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు. దీంతో రానున్న రెండు, మూడు రోజల్లో చంద్రబాబు, పవన్ కలిసి ఢిల్లీ వెళ్లే అవకాశముంది. ఈ నేపథ్యంలో అక్కడి పరిణామాలపై నేతలిద్దరూ చర్చించినట్టు తెలుస్తోంది.

**ఆకస్మికంగా పురందేశ్వరీ ఢిల్లీ పయనం**

కాగా, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆకస్మికంగా గత రాత్రి ఢిల్లీ



వెళ్లారు. బుధవారం నంద్యాలలో ఆమె పర్యటన ఉండగా పార్టీ అధిష్టానం నుంచి ఫోన్ రావడంతో ఆ టూర్‌ను క్యాన్సి ల్ చేసుకుని ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. పొత్తులపై బీజేపీ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల పొత్తులపై పార్టీలోని నేతల నుంచి పురందేశ్వరీ అభిప్రాయాలను సేకరించారు. ఆ నివేదికతో హస్తినకు వెళ్లినట్లు సమాచారం. నేడు బీజేపీ అధిష్టానంతో జరిపే చర్చలలో పొత్తుపై క్లారిటీ రావచ్చని డిల్లీ వర్గాల నుంచి టాక్ వినిపిస్తోంది

## 18 నుంచి టెన్త్ ఎగ్జామ్స్ స్కూళ్లకు చేరిన హాల్ టిక్కెట్స్

**ఆన్ లైన్‌లోనూ అందుబాటులో**
**రాత పరీక్షకు 5.08 లక్షల మంది విద్యార్థులు**
**2676 ఎగ్జామ్ సెంటర్స్ ..**
**అయిదు నిమిషాలు గ్రేస్ టైమ్**
**నిమిషం నిబంధన సడలింపు**

తెలంగాణలో పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు రేపు విడుదల కానున్నాయి. ఈ నెల 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రింటెడ్ హాల్ టికెట్లను స్కూళ్లకు అధికారులు పంపించారు. అలాగే స్కూళ్ల యాజమాన్యాలతో సంబంధం లేకుండా వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు నేరుగా హాల్టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ పరీక్షల కోసం 2,676 సెంటర్లను ఏర్పాటు చేయగా.. 5.08 లక్షల మంది విద్యార్థులు హాజరవనున్నారు. పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి. ఇక టెన్త్ పరీక్షలలోనూ నిమిషం నిబంధనలో మార్పు చేశారు.. గ్రేస్ పిరియడ్ ను అయిదు నిమిషాలకు పెంచారు.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..**

మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్( హిందీ)
మార్చి 21: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 23: మ్యాథమెటిక్స్
మార్చి 26: సైన్స్ పేపర్ -1(ఫిజిక్స్)
మార్చి 28: సైన్స్ పేపర్ -2(బయాలజీ)
మార్చి 30: సోషల్ స్టడీస్
ఏప్రిల్ 1: ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఏప్రిల్ 2: ఒకేషనల్ కోర్సు(సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో తాను శాయశక్తులా కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మీడియా డైరీ-2024 ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయమై తాను చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమగ్ర మీడియా సమాచారంతో డైరీ తీయడంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తున్నందుకు ఫెడరేషన్ నాయకులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, కార్యదర్శులు సలీమా, గుడిగ రఘు తదితరులు పాల్గొన్నారు.

## మోదీతో సందేశ్ ఖాలీ బాధితుల భేటి

కోల్ కతా :దేశంలోని తొలి మెట్రో వాటర్ టన్నెల్ రైలు మార్గాన్ని ప్రారంభించందుకు కోల్ కతా వచ్చిన ప్రధాని మోడీని నేడు సందేశ్‌ఖాలీ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా తమకు ఎదురైన సమస్యలను ప్రధానికి చెప్పుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన షాజహాన్‌పై భూకబ్జాలు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సందేశ్‌ఖాలీ మహిళలు ఆరోపించారు. ఈ సందర్భంగా తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. ప్రధాని ఎంతో ఓపికగా వారి ఆవేదనను విని కలత చెందారు. దీంతో బాధిత మహిళలు మరింత భావోద్వేగానికి గురయ్యారు. వారికి తగిన న్యాయ చేస్తానని హామీ ఇచ్చారు..

కాగా, గత నెలలో స్థానిక తృణమూల్ కాంగ్రెస్ నేత షేక్ షాజహాన్, ఆయన అనుచరులు పలువురు మహిళలపై లైంగిక దాడులు, భూ ఆక్రమణలకు పాల్పడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిపై బీజేపీ తీవ్ర నిరసనలు వ్యక్తం చేయగా, మహిళలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. కోర్టు జోక్యం చేసుకోవడంతో 40 ఏళ్ల షాజహాన్‌ను గతవారంలో బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాల్సిందిగా కోల్‌కతా హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది.

## దూర ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త

హైదరాబాద్: సుదూర ప్రాంతాలకు వెళ్లేవారికి టీఎస్ఆర్టీసీ శుభవార్త తెలిపింది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సుల్లో బెర్తులపై 10% రాయితీని ప్రకటించింది. ఏప్రిల్ 30 వరకు ఇది అమల్లో ఉండనుంది. లహరి ఏసీ స్లీపర్ హైదరాబాద్ %--% చెన్నై, తిరుపతి, విశాఖ, బెంగళూరు రూట్లలో నడుస్తుండగా.. స్లీపర్ కమ్ సీటర్ హైదరాబాద్ %--ూణదీ%, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌కు, గోదావరిఖని %--% బెంగళూరు, కరీంనగర్ %--% బెంగళూరు, నిజామాబాద్ %--% తిరుపతి, నిజామాబాద్ %--% బెంగళూరు, వరంగల్ %--% బెంగళూరు రూట్లలో తిరుగుతున్నాయి.

## పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించాలి...



మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

గర్భిణీలు,బాలింతలు,శిశువులకు సరైన పోషకాహారం ఇచ్చి పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం గుర్రంపూడు మండలం శాకాజీపురం గ్రామంలో కొండమల్లేపల్లి ప్రాజెక్టు ఐ.సి.డి.యస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గర్భిణిలకు,తల్లులకు,పోషకాహారం గురించి వివరించారు.తల్లులందరు అందుబాటులో ఉన్న ఆకుకూరలను,పండ్లు,పప్పుదినుసులు తినాలని రోజు ఆహారంతో పాటు వేడిచేసిన నీళ్లను ఎక్కువగా తీసుకోవాలని వివరించారు.అనంతరం గర్భిణి స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ ఉదయ,ఏ.సి.డి.పి.ఓ శాంతి, సూపర్వైజర్లు ప్రమీల, వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు అహేల్య,నజీమా,శశికళ,నాగమణి,రేణుక,శాంతమ్మ,లలిత,నాగమణి,విజయ, అంగన్వాడీ కార్యకర్త అలివేలు,ఆశా కార్యకర్తలు శిల్ప,యాదమ్మ,వెలుగు సిసి పద్మ,గర్భిణీ స్త్రీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాల పోచమ్మ ఎల్లమ్మ తల్లి గుడి పునర్నిర్మాణ ప్రారంభోత్సవం...







ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ గ్రామంలో గ్రామ దేవతలైన మాల పోచమ్మ ఎల్లమ్మ తల్లి గుడి పునర్నిర్మాణం ప్రారంభోత్సవం ప్రారంభించిన మల్లంపేట్ కౌన్సిలర్ లక్ష్మీ ఆంజనేయులు,సంధ్యా హనుమంతరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి గ్రామాన్ని కాపాడుతున్న గ్రామ ప్రజలను ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో చూస్తున్న గ్రామదేవతల గుడి చిన్నగా ఉండడంతో గుడి పెద్దగా కట్టలని గ్రామ పెద్దలు నిశ్చయించుకున్నామని ఇందులో భాగంగానే ఈరోజు హోమం మరియు పూజలు చేసి గుడి నిర్మాణ పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు మారుతి యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్, లక్ష్మణ్, నవీన్, కృష్ణ ,బిక్షపతి,అరుణ్, సాయి, రాజు, నందు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - పిల్లి రామరాజు యాదవ్



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నల్లగొండ

నల్లగొండ పట్టణం 9వ వార్డు గంధవారి గూడెం కి చెందిన చిన్నాల ముత్తమ్మ – కి”శే మల్లయ్య యాదవ్ యొక్క కుమారుడు నాగరాజు యాదవ్ %డ% మనీషా, వివాహా వేడుకకు జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్గొండ నియోజకవర్గం ఇంచార్జ్ – పిల్లి రామరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## టి యు ఎఫ్. నియోజకవర్గ అధ్యక్షులుగా జోగు అంజయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 6 ప్రజా గొంతుక ప్రతినిధి.



భువనగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా జోగు అంజయ్య ను రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం. అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం బుధవారం అందజేశారు ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పెద్దలు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ. శ్రీనివాస్ . ఉమ్మడి.జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు. కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బలవంత రెడ్డి ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి శ్రీనివాస్ రాజు వలిగొండ టి యు ఎఫ్.. మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల.మల్లమ్మ..ప్రధాన కార్యదర్శి . బొడిగె సుదర్శన్ . కదిరేని స్వామి.మంటి లింగయ్య మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి నీ కలిసిన

## “ఎన్నారై చింత ప్రవీణ్ కుమార్ ఐఓసీ యుఎస్ఎ మెంబర్

– చింత ప్రవీణ్ కుమార్ “ఎన్నారై ఐఓసి యూఎస్ఏ మెంబర్”



వరంగల్ మార్చి 6(ప్రతినిధి:హైదరాబాద్ ప్రగతి భవన్ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం,బయోడేటా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ “ఎన్నారై” అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని అన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యువకుడు విద్యావంతుడు బడుగు బలహీన వర్గాల నాయకులు చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 6 ప్రజా గొంతుక ప్రతినిధి:



ఈనెల 12న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృతజ్ఞత సభకు రావాలని బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరిలోని క్యాంప్ ఆఫీసులో. ఉద్యమకారుల.ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ. శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి క్రిస్టఫర్. ఆహ్వానించారు. బుధవారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బల్వంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి శ్రీనివాస్ నాగార్జున . నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య.వలిగొండ టి యు ఎఫ్.మహిళా అధ్యక్షురాలు. గంధ మల్ల మల్లమ్మ.. టి యు ఎఫ్ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి బోడిగ సుదర్శన్ మంటి లింగయ్య మంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నారి శక్తి వందన్ కార్యక్రమం కి అధికసంఖ్యలో పాల్గున్న మహిళలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





మధిర మండలం నిదానపురం గ్రామంలో ఏర్పాటు చేసిన నారీ శక్తి వందన్ స్క్రీన్ తో లైవ్ కార్యక్రమం లో స్థానిక మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు,భారత ప్రధాని నరేంద్ర మోడీ స్క్రీన్ తో లైవ్ లో మాట్లాడుతు,కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు,వాటి అమలు తీరును వివరించటం జరిగింది.

ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథి, కొల్లిపాక శ్రీదేవి మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, గుగులోత్ నాగేశ్వరరావు మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుంచం మల్లేశ్వరి మండల మహిళ మోర్చా అధ్యక్షులు గుండా శ్రీలక్ష్మి మహిళ నాయకులు, అమరావది రాజేశ్వరి కిసాన్ మోర్చా అధ్యక్షులు అమరావది రవీందర్ రెడ్డి మాన్ కి బాత్ జిల్లా కన్వీనర్, కొప్పు రావూరి రామయోగేశ్వరావు చల్ల నరసింహారెడ్డి, శైలేజా మెడిశెట్టి నాగార్జున అమరావది నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంట మండలంలోని శాయంపేట

## గామంలో ఐమాక్స్ లైట్స్ ని ప్రారంభించిన జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యాం.

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట :



ఈ సందర్భంగా జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని వావిలాల, పెద్ద%శీ%పల్లె, జగ్గయ్యపల్లి, పాపక్కపల్లె శంభునిపల్లె తనుగుల, నాగంపేట్, కోరపల్లి, వెంకటేశ్వరపల్లి, గ్రామాలలో జిల్లా పరిషత్ నిధి నుండి ఒక్కొక్క గ్రామానికి ఒక లక్ష రూపాయలు చొప్పున కేటాయించి ఆయా గ్రామాలలో ఐమాక్స్ లైట్లు నిర్మాణం చేయడం జరిగింది వారు గుర్తుచేయడం జరిగింది.ఇవే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వారు గుర్తు చేశారు. జమ్మికుంట మండలాన్ని అభివృద్ధి దశలో నడిపించడంలో తన వంతు కృషి చేస్తున్నానని వారు గుర్తు చేశారు. ఈ నిధులే కాకుండా ఇతరత్రా నిధులు కూడా తీసుకువచ్చి జమ్మికుంట మండలాన్ని అభివృద్ధి చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది. అభివృద్ధిలో భాగంగా ఆయా గ్రామాలకు అత్యవసర నిధులు అవసరం ఉన్నట్టయితే మా దృష్టికి తీసుకు రావాల్సిందిగా వారు గ్రామ ప్రజల్లో ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ సర్పంచ్ ఆకనపల్లి సుజాత భద్రయ్య, ఉప సర్పంచ్ లింగంపల్లి రవీందర్రావు, దేవేందర్ రావు, యమ రవీందర్,సుంకరి శ్రీనివాస్, కిషన్ రావు, పంచాయతీ కార్యదర్శి కిషన్, కారాబర్ స్వామి,రాజు అరవింద్ ,క్రాంతి, శివ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర మండలం తొండల గోపవరం గ్రామంలో మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మరియు ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషి తో మంజూరైన నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టినపనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పనిని ప్రారంభించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ మండల ఎంపిపి మెండెం లలిత స్థానిక మాజీ సర్పంచ్ పింగలి శిరీష రామిరెడ్డి స్పెషల్ ఆఫీసర్ వై ప్రభాకర్ పంచాయతీ సెక్రెటరీ రావిరాల విజయలక్ష్మి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్ణాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోట డేవిడ్ కాశిబోయిన శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు వాసిరెడ్డి రవికుమార్ షేక్ ఖన్నం సాహెబ్ నరెడ్ల వెంకటరెడ్డి చావా వెంకటేశ్వరరావు కరివేద రాంబాబు మెండం వెంకయ్య బొబ్బిళ్ళ వీర వెంకయ్య చేబ్రోలు హనుమంతరావు లక్ష్మణ్ బాబు మలుగు వీర బ్రహ్మచారి అద్దంకి వెంకటరత్నం చేబ్రోలు యాదాద్రి చేబ్రోలు బాబురావు నల్లమల భారతి నల్లమల వెంకటేశ్వరరావు మేడేపల్లి మాధవరావు కర్నాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు







మధిర మండలం మహాదేవపురం గ్రామ వాస్తవ్యులు నల్లపు మాణిక్యమ్మ తనకు, తన కుటుంబములో దేవుడు చేసిన మేలులు కొరకు మరియు క్రైస్తవ తపస్కాల దినములను పురస్కరించుకొని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.నల్లపు మాణిక్యమ్మ మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేయాలని మీ సంకల్పమునకు మీ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి దేవుని దీవెనలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఎప్పుడూ ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాము.

ఈ అన్న వితరణ కార్యక్రమంలో నల్లపు మాణిక్యమ్మ కుమారులు-కోడళ్ళు మనుమడు-మనవరాలు పాల్గొన్నారు. నల్లపు మణికమ్మ నల్లపు రమేష్ మరియు నల్లపు నాగరాజు మానసిక దివ్యాంగ పిల్లలకు అన్నవితరణ చేయాలని మీ మనసుకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423.

# పాఠశాలల విద్యార్థులకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు





**ప్రజా గొంతుక/ కేసముద్రం /మార్చి /6:**

కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్,షార్ప్నర్, ఎరేజర్ లతో కూడిన పరీక్ష సామాగ్రి కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు.పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, దేవాలయం లాంటి పాఠశాలలో భగవంతుడి స్వరూపం లాంటి ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని, కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో చదువుకున్న వారికి మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువుతో మంచి గుర్తింపును సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు.అదేవిధంగా ఎన్ని లక్షలు సంపాదించిన సహాయం చేసే వారు లేని ఈ రోజుల్లో మండల కేంద్రంలో అనేకమంది నిరుపేదలకు ఎన్నో రకాలుగా సహాయం చేస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలలో పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఏ పదవి లేనప్పుడే ఎన్నో విధాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న అతడు రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినా కూడా మేమంతా కలిసికట్టుగా మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచర్ల రాములు మాట్లాడుతూ సహాయం చేయాలని మంచి వ్యక్తిత్వం కలిగి నిరుపేదలు ఎదురు చూడకుండానే సహాయాన్ని వారి తలుపు తట్టి అందజేయడం గమనార్హం అని ఇలాంటి వ్యక్తి సమాజానికి అవసరమని,వీరి ఫౌండేషన్ ద్వారా అందే సేవలు చాలా గొప్పవని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే ఒక లక్ష్యంతో ఏమీ ఆశించకుండా సమ్మి గౌడ్ సేవలు అందజేస్తున్న సమ్మయ్య గౌడ్ కి మా తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని, కొంతమందికి ధనం ఉండి గుణం ఉండదు, కొంతమందికి గుణం ఉండి ధనం ఉండదు కానీ అవి రెండు కలిగియున్న సమ్మయ్య గౌడ్ ను చూసి అతడు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలను గుర్తించి అందరము వారికి చేదోడు వాదోడుగా నిలబడాలని,సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన చిలువేరు సమ్మయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తూ ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా,కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్ కుమార్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య,మాజీ సర్పంచ్ కందుకూరి దాసు,వల్లాల రాజేందర్,శ్రావణ్, గొడిశాల వెంకన్న, మెంచు వంశీ,శీలం యాకన్న,తీగల శ్రీను, ఉప్పలయ్య, రవి, నాగన్న, ఉమ్మయ్య, భాస్కర్,శీలం మహేష్, కొండేటి కళాధర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీటి బోరు పనులు ప్రారంభించిన ఎంపీటీసీ వేముల భారతి



**ప్రజా గొంతుక మార్చి 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**

అశ్వారావుపేట మండలంలో అశ్వరావుపేట పట్టణం గ్రామపంచాయతీ పరిధిలోగల చిన్నంశెట్టి బజారులో గత నాలుగు రోజుల క్రితం పాత వాటర్ బోరు పూర్తిగా పాడుకోవడంతో స్థానిక ప్రజలు త్రాగునీరు కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకుని వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే కొత్త బోరు నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎంపీటీసీ వేముల భారతి అన్నారు.కాంగ్రెస్ పార్టీ హస్తం పేదల నేస్తం అని నిరుపేద ప్రజల కోసమే నని ఆరు గ్యారంటీలు తీసుకురావడం జరిగిందని వీటితోపాటు ప్రజా సంక్షేమం కోసం ప్రజాప్రతినిదులం పాటుపడతామని అన్నారు.ఈ ప్రారంభోత్సవానికి ఎంపీ ఓ సీతారామరాజు.పంచాయతీ కార్యదర్శి గజవల్లి హరికృష్ణ.సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ.జూపల్లి రమేష్.జూపల్లి ప్రమోద్.చిన్నంశెట్టి సురేష్.నంద్రు రమేష్.పసుపులేటి శేఖర్. కర్నాటి నాగేశ్వరరావు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి-

## - సిపిఐ (యం ఎల్ ) మాస్ లైన్

**ప్రజా గొంతుక న్యూస్: ఖమ్మం ఇరుగు పుల్లారావు**

మూడు విప్లవ సంస్థల సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మూడు రోజుల చారిత్రాత్మక ఐక్యతా సదస్సు,గొప్ప తెలంగాణ సాయుధ పోరాటం (1946-51) మరియు నక్సల్బరీ తరహా విప్లవాత్మక ప్రజా పోరాటానికి కేంద్రమైన ఖమ్మంలో జరిగిన %జూ×(మీా%) విప్లవాత్మక చొరవ మరియు పీసీసీ సిపిఐ (యం ఎల్ ) విజయవంతంగా ముగిసింది.

కొత్త పార్టీ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఏకంగా అఖిల భారత శ్రామికవర్గ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు కృషి చేస్తామని, ఐక్యంగా పోరాడాలని, తక్షణ కర్తవ్యంగా అన్ని ఫాసిస్టు వ్యతిరేక శక్తులతో ఏకమై 2024 ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ను ఓడించాలని ప్రతిజ్ఞ చేసింది.

ప్రతినిధులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఈ మూడు పత్రాలు - కొత్త ప్రజాస్వామ్య విప్లవం, పార్టీ రాజ్యాంగం మరియు రాజకీయ తీర్మానం అనే మూడు పత్రాలను సమావేశం ఆమోదించింది. 21 మంది సభ్యుల సెంట్రల్ కమిటీ, 9-సభ్యుల పొలిట్‌బ్యూరో మరియు 3-సభ్యుల కంట్రోల్ కమీషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాకూర్ (పశ్చిమ బెంగాల్) ప్రధాన కార్యదర్శిగా మరియు కామ్రేడ్ సుభాష్ దేబ్ (త్రిపుర) మరియు కామ్రేడ్ పోటు రంగారావు (తెలంగాణ) సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది.

జియోనిస్ట్ ఇజ్రాయెల్ రాజ్యం ద్వారా జరిగిన మారణహోమ దురాక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలతో కలిసి నిలబడండి.మణిపూర్‌లో మెయిటీకి వ్యతిరేకంగా ఫాసిస్ట్ బిజెపి-ఆర్ఎస్ఎస్ పాలన ప్రాయోజిత హింసను ఖండించండి.కామ్రేడ్ జి ఎన్ సాయిబాబా మరియు



ఇతరులపై కేసును ముంబై కొట్టివేసిందని ఎక్స్ప్రెస్ బిగ్ రిలీఫ్అతను చాలా సంవత్సరాలుగా నిర్బంధించబడినందుకు భారత ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని హైకోర్టు మరియు మేము డిమాండ్ చేస్తున్నాము.భారతీయ సమాజంలోని శ్రామిక, కర్షకులు, అణగారిన వర్గాల ప్రజలందరి పోరాటాలకు అండగా నిలవాలని నిర్ణయించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్థాపన కోసం తెలుగు ప్రజలు కూడా తమ ప్రాణాలను అర్పించిన ప్రైవేటీకరణను వ్యతిరేకించండి.

యూ ఏ పి ఏ , ఏ యఫ్ ఎస్ పి ఏ వంటి అన్ని క్రూరమైన చట్టాలను వ్యతిరేకించండి.

కొత్త పార్టీ, %జూ×(మీా%) మాస్ లైన్ కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశాలో కార్యవర్గాలను కలిగి ఉంది.

# మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రాజ్



**మెదక్ ప్రజా గొంతుక న్యూస్:**

అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ మెదక్ జిల్లా కలెక్టర్ గా ప్రభుత్వంచే నియమించబడిన రాహుల్ రాజ్ బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో మెదక్ జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో సి. టి. సి పై సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు రమేష్, ఆర్డీవో రమాదేవి, కలెక్టర్ కార్యాలయ ఏవో ఎమ్ డి యూనిఫ్ డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈవో ఎల్లయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ ఈ నరసింహులు, ఏడి మైన్స్ జయరాజ్ ఇతర శాఖల అధికారులు లు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ప్రజా పాలన కార్యక్రమం అమలుతీరు, ధరణి, జిల్లాలో తాగునీటి సమస్య, ఏడుపాయల జాతర నిర్వహణ విధానం వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, భూసేకరణ, ప్రజావాణి కార్యక్రమం, తదితర అంశాలపై చర్చించారు.

# నత్తనడకన సాగుతున్న పనులు

**- ఏడుపాయల మహా జాతరకు ఇంకా రెండు రోజులే గడువు**

**- జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగొద్దని ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే**

**పాపన్నపేట ప్రజా గొంతుక:**



దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గమ్మ సన్నిధిలో శివరాత్రికి మూడు రోజులపాటు మహా జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. 8న శివరాత్రి, 9న బండ్ల ఊరేగింపు, 10న రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. మహా జాతరకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తారు. వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోతే వారు పడే అవస్థలు అన్ని ఇన్ని కావు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు అమ్మ దర్శనానికి వచ్చి మూడు రోజులు ఇక్కడే ఉంటారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని భక్తులు విన్నవిస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి ముని పుట్టకు సమీపంలో మరుగుదొడ్లు నిర్మించినా అవి మూన్నాళ్ళకే నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. నిరుపయోగంగా మారడంతో గడ్డి, పిచ్చి మొక్కలు పేరుకు పోతున్నాయి. దీంతో పాటు మంజీరా నదిలో పుణ్యస్నానం ఆచరించిన అనంతరం దుస్తులు మార్చుకునేందుకు గదులు సైతం సరిపడాలేవని భక్తులు వాపోతున్నారు.

ఏడుపాయల జాతరకు విచ్చేయుచున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ఎమ్మెల్యే రోహిత్, జాయింట్ కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, రమేష్ పలుమార్లు జిల్లా స్థాయి అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించి సూచించారు. మార్చి 4 న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి జాతరకు త్వరగా ఏర్పాట్లు పూర్తిచేసి భక్తులకు ఇక్కట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. జాతరకు రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ అధికారులు పనులు పూర్తి చేయడంలో నత్తతో పోటీ పడుతున్నట్లు అర్థమవుతుందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ సమీక్షలు కాగితాలకే పరిమితమై జాతర పనులపై పర్యవేక్షణ కరువై పనులు నత్త నడకన నడుస్తున్నాయి. జిల్లాస్థాయి సమీక్షలు మెదక్ లో నిర్వహించి... క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు పూర్తి కావడం లేదు. అంతేకాకుండా ఈ సమీక్షలో గత అనుభవాలను క్షేత్రస్థాయి అధికారుల అనుభవాలను తీసుకోకుండానే గత నివేదికల ఆధారంగానే సమీక్షలు నిర్వహించడంతో పనుల్లో పూర్తిస్థాయిలో జాప్యం జరుగుతుంది. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు పాత బేషన్ ఉన్నా వాటికి డ్రైనేజీ క్లియర్ చేయకుండా సున్నం మాత్రం వేసి వదిలేశారు. మరికొన్ని మరుగుదొడ్లకు పాత డేరాలే కట్టి చేతులు దులుపుకున్నారు. నీటి అవసరాలు తీర్చేందుకు కుళాయిలు ఉన్న వాటికి నల్లాలు బిగించకపోవడంతో నీరు వృధాగా పోతోంది. జాతర తిలకించడానికి ఎల్ఈడి స్క్రీన్ లతో పాటు.. వనంలో ఉండే భక్తులకు లైట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. జాతర ప్రారంభమైన మొదటి రోజున బిగించి రెండు రోజులకే రూ.లక్షలు కాజేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. హరిత హోటల్ పక్కనుండి ప్రాజెక్టుకు వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడానికి మంగళవారం సాయంత్రం గుంతలు తీస్తున్నారు. వీరి పనులకు ఇదే నిదర్శనంగా చెప్పవచ్చు. అదే దారిలో మురికి కాలువ నీళ్లు వెళ్లి మొదటి బ్రిడ్జి సమీపంలో పెద్ద మురికిగుంత ఏర్పడి దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్డు, నీటి ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. గత ఏడాది జరిగిన తప్పులను మరల పునరావృతం కావద్దని ఆయా శాఖల అధికారులకు స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, అదనపు కలెక్టర్ లు హెచ్చరించిన కొందరు అధికారుల్లో మార్పు రాలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఆయా శాఖల అధికారులు పనుల నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని భక్తుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పనుల్లో నాణ్యత పురోగతిపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గతంలో ఉచితంగా ఎల్ఆర్ఎస్ ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి:



**-ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ప్రజా గొంతుక దిల్సుఖ్నగర్:**

గత ఎన్నికల హామీలలో భాగంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఎల్.ఆర్.ఎస్. ని పూర్తిగా నయా పైసా ఖర్చు లేకుండా చేస్తామని బూటకపు వాగ్దానంతో ప్రజలను మభ్యపెట్టి ఈరోజు అధికారంలో రాగానే సామాన్య ప్రజలను నడ్డి విరిచే విధంగా ఎల్ఆర్ఎస్ పైన సుమారు 20వేల కోట్ల రూపాయల వసూలు చేసే విధంగా ఉండడానికి తప్పు పట్టి ఈనాడు ప్రజల పక్షాన ప్రజల తరఫునుండి టిఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైంది. దానిలో బాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని జోనల్ కార్యాలయం ముందు భారస పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఇవ్వటానికి వ్యతిరేకం కాదు కేవలం ఎలక్షన్ రాగానే బూటకపు హామీలు ఇచ్చి అమలు చేయలేని స్థితికి దిగజారి నందుకు ప్రజల తరపున పోరాటానికి సిద్ధమైంది ఎల్.ఆర్.ఎస్. పైన నయా పైసా తీసుకోకుండా చేసేంతవరకు టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది అని సుధీర్ రెడ్డి గారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దయనంద్ గుప్తా, ఎగ్గే మల్లేశం గార్లు మరియు నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు, అధ్యక్షురాళ్లు, పలు విభాగాల చైర్మన్లు, ధర్మకర్తలు,అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు తెలంగాణ పక్షాన ఒక విన్నపం





ప్రజా గొంతుక న్యూస్

మహమ్మదాబాద్ మార్చ్ 6మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన రెండవ వేతన సవరణ సంఘానికి పి ఆర్ టి యు తెలంగాణ సంఘ పక్షాన ఒక విన్నపం చేయుచున్నాం ఉపాధ్యాయులకు ఇస్తున్న గ్రేడ్లలో బేసిక్ పే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మరియు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు మధ్య బేసిక్ పై వ్యత్యాసం చాలా ఉంది కావున ఈ వేతన సవరణలో ఈ వ్యత్యాసము తగ్గించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కూడా బేసిక్ పై పెంచాలని విన్నవించుకుంటున్నాము అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు సంవత్సరానికి ఆరు ఇస్తున్నారు వాటిని సంవత్సరానికి 12 పెంచవలసిందిగా కోరుచున్నాము ఉపాధ్యాయులు ఉద్యోగుల తల్లిదండ్రుల కర్మకాండలకు ఇచ్చే ఖర్చులు రూపాయలు ఇరవై వేల నుండి 50 వేలకు పెంచాలని కోరుతున్నాము.విజయ్ భూషణ్జిల్లా ప్రధాన కార్యదర్శి. పి ఆర్ టి యు తెలంగాణ మహబూబ్ నగర్ రాంచందర్ రాథోడ్రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు

## ఆకాశంలో సగం
## అవకాశాల్లో సగం అన్నింటా సగం.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు మహిళ పారిశుధ్య కార్మికులకు మరియు మెప్మా ఆర్ పి లకు మహిళా మునిసిపల్ వార్డ్ ఇంచార్జిలకు ఘనంగా శాలువా లతో సత్కరించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతు

మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. జయహో... జనయిత్రి' ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులకు శుభాకాంక్షలు.అన్నీ మారుతున్నాయి. మహిళల పట్ల మన ఆలోచనా ధోరణి తప్ప,యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని.కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్ల ,మునిసిపల్ వైస్ చైర్మన్ విద్యా లత ,6వ వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి ఏడవ వార్డు కౌన్సిలర్ కళ్యాణి 8వ వార్డు కౌన్సిలర్ అప్పారావు 15వ వార్డు కౌన్సిలర్ కోనధని 16వ వార్డ్ కౌన్సిలర్ నాగ సులోచన 17వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట్ల లక్ష్మి ,22వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ కో ఓప్షన్ సభ్యురాలు భరణి ,హెల్త్ అసిస్టెంట్ రేవతి,మెప్మా సి ఓ ఉపేంద్రమ్మ , మేనేజర్ రవీందర్ , ఆర్ ఐ రాము , ఏ ఈ నరేష్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుక







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

**మదిర మండలం వంగవీడు గ్రామ వాస్తవ్యులు ఎస్ వెంకటేశ్వర రెడ్డి ,కృష్ణకుమారి దంపతుల కుమార్తె ప్రవళిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు పిల్లలకు స్వీట్స్, ఫ్రూట్స్ ఇచ్చి నిత్యవసర సరుకులు కోసము ఆర్థిక సహాయం చేసినారు. ప్రవల్లిక రెడ్డి మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మానసిక దివ్యాంగ పిల్లల తరుపున దేవుని ప్రార్థిస్తున్నాము. ఎస్ వెంకటేశ్వర రెడ్డి కృష్ణ కుమారి మీ పాప పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423.**

# రాజకీయంగా మహిళలు స్వావలంబన శక్తిని కలిగి ఉండాలి



– బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ కార్యక్రమం

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని స్థానిక జూబ్లీ గార్డెన్ జనగామ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ కార్యక్రమం జిల్లా మహిళా అధ్యక్షురాలు మతి మాలతి రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నారి శక్తి వందన్ కన్వీనర్ శివరాజ్ యాదవ్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్ హాజరయ్యారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ప్రసంగం పశ్చిమ బెంగాల్ కలకత్తా నుండి ప్రసంగించగా వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ యొక్క పాత్ర చాలా గొప్ప దని





మహిళలు ఆర్థిక సావలంబన కలిగిరి ఉన్నట్లయితే ఆ యొక్క కుటుంబం ఆ యొక్క సమాజం బాగుపడుతుందని తెలుపుతూ మహిళలు ఏ విధంగా తమ యొక్క ఇంటిని చక్కదిద్దుకుంటున్నారో,ఈ యొక్క సమాజాన్ని దేశాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ ప్రభుత్వం మహిళలకుసుమారు 8 లక్షల కోట్ల రూపాయల డ్వాక్రా రుణాలు,వడ్డీ లేని రుణాలు ఇచ్చిందని తెలిపారు.రాజకీయంగా స్థానిక సంస్థలలో 50 శాతం ఉన్న మహిళలను గౌరవించాలని,వారికి చట్టసభలలో 33% రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు.భారతీయ జనతా పార్టీ ఒక సామాన్య ఆదివాసీ మహిళలను గౌరవించి రాష్ట్రపతి పదవి ఇచ్చిందని అదేవిధంగా రాబోవు కాలంలో రాజకీయంగా మహిళలు స్వావలంబన శక్తిని కలిగి ఉండాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనురాధ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,సౌడ రమేష్,దేవరాయి ఎల్లయ్య,గుజ్జుల నారాయణ, మహిపాల్,ఆవుల శ్రీనివాస్,విజయభాస్కర్,క్రాంతి మరియు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు,ఆర్పీలు,ఆశా వర్కర్లు, ఎన్జీవో ఆర్గనైజేషన్ మహిళలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలి

– జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఎల్ఆర్ఎస్ను ఫీజు రద్దు చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్కు ఫీజులు వసూలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎల్ఆర్ఎస్ను ఉచితంగా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట మార్చడం విడ్డూరం అని,గతంలో ఎల్ఆర్ఎస్ కోసం మా ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది.కేవలం రూ.1000 తో రిజిస్టర్ చేశాము.ఆ రోజు మమ్మల్ని తప్పుపడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారు.ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని,ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని భట్టి పిలుపునిచ్చారని..ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామని ఉత్తమ్కుమార్ రెడ్డి చెప్పారని,నో ఎల్ఆర్ఎస్..నో బీఆర్ ఎస్ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారని పల్లా గుర్తు చేశారు.బీఆర్ ఎస్ పాలనలో ప్రతి విషయంపై కాంగ్రెస్ ఆరోపణలు చేసిందన్నారు.పేదల నుండి సొమ్ము దోచుకుంటున్నారని సీతక్క ఆనాడు అన్నారని,ఇప్పుడు ఎల్ఆర్ ఎస్ ఫీజుల వసూళ్లపై భట్టి, ఉత్తమ్, సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఉచితం అని ఇప్పుడు ప్రజల నుంచి రూ.20 వేల



కోట్లు వసూలు చేయడానికి సిద్ధపడ్డారు.దీని వల్ల 25 లక్షల పైచిలుకు కుటుంబాలకు భారం పడుతుంది.ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు వసూలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం భారం మోపుతోందన్నారు.మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తి పెట్టారని,ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నట్లుగా ఉందని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ను వెంటనే విరమించుకోవాలన్నారు.కాంగ్రెస్ చెప్పినట్లు ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

పుట్టపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం...

ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు నిజ జీవితంలో తల్లిదండ్రులు కన్న కళలను నెరవేర్చి ఉన్న ఊరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.అనంతరం విద్యార్థులే ఉపాధ్యాయులై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు కె.శంకర్, బి. వెంకటయ్య, కె.శంకర్ అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



ప్రజా గొంతుక మార్చి 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలంలో రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన పెట్టిన రైతు నేస్తం టెలికాన్ఫరెన్స్ యూనిట్స్ ను ప్రారంభించడం జరిగింది. అశ్వరావుపేట నియోజకవర్గం లో ఈ రైతు నేస్తం వీడియో కాన్ఫిడెన్స్ యూనిట్ ను ములకలపల్లి మండలంలో రైతు వేదిక వద్ద అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ లాంచనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి శుక్రవారం మంగళవారం రోజుల్లో జరిగే రైతుల ట్రైనింగ్ ప్రోగ్రాం కి డైరెక్టుగా,వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయానికి సంబంధించిన శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటారు అని వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు మరియు వ్యవసాయానికి సంబంధించిన ప్రతి సమస్య మీద వారు అవగాహన కల్పిస్తారు అని కావున రైతులందరూ ఈ చక్కటి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలనీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల



అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ మండల మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి జగన్నాధపురం ఎంపీటీసీ సున్నం సునీత నోడల్ అధికారి సూర్యనారాయణ టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయి నారాయణ మండల వ్యవసాయ అధికారి కరుణామయి మరియు నియోజకవర్గ ఏవో,ఏఈవో లు ములకలపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి మరియు మండల పాత్రికేయులు,మండలంలోని అన్ని శాఖల అధికారులు మండల మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఆర్థిక బలోపేతానికి రైతు నేస్తం





ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ,మార్చి 06:

ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతాంగ ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం చేయూత నివ్వాలని గొప్ప సంకల్ప బలంతో రైతు వేదికల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు నేరుగా అందించాలన్న గొప్ప ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫెరెన్స్ కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ప్రారంభించగా బుధవారం స్టేషన్ ఘన్పూర్ మండలం చాగల్లు గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా,అధికారులు,రైతులతో కలిసి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో వర్చువల్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా అనుసంధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సమగ్ర వ్యవసాయ విధానంపై వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ముందస్తుగా నియోజక వర్గానికి ఒకటి చొప్పున 110 కేంద్రాలలో రైతునేస్తం ను ప్రారంభించినట్లు తెలియజేస్తూ మొత్తంగా 2601 కేంద్రాలలో విస్తరింప జేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.రైతుల సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వం ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ రైతుల ఆర్థిక బలోపేతానికి రైతు నేస్తం తో మరింత దగ్గరవుతూ విత్తనాలు, ఎరువులు,మార్కెట్ విధానం పై అవగాహన పరచడం,పంటల మార్పిడి,తక్కువ నీటితో ఎక్కువ లాభాలు గడించే విధంగా 110 కేంద్రాలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించామన్నారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి రైతులు తాము వినూత్న పద్ధతుల్లో ఆదర్శ రైతులుగా వ్యవసాయ సాగు చేపట్టి సాధిస్తున్న విజయాలను,అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు.అధికారులు,శాస్త్ర వేత్తల సాంకేతిక సలహాలు పాటించడం వలననే పంట మార్పిడి,స్థిరాదాయ పంటలు చేపట్టడం,వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతో రానిస్తూ అధిక దిగుబడితో పాటు అధిక ఆదాయం పొందుతూ సాధికారత దిశగా కొనసాగుతున్నట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న,వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్,ప్రజా ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## అభాగ్యులకు అండ కోమటిరెడ్డి సుశీలమ్మ పౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

వృద్ధాప్యంలో నీడ లేని అభాగ్యులకు మహిళలకు అండగా నిలిచి ,వారికి ఆశ్రయం కల్పించేందుకు కోమటి రెడ్డి సుశీలమ్మ పౌండేషన్ జనగాంలో తొలుత 144 మంది వృద్దులు నివాసం ఉండేలా 14 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేకంగా నిర్మించిన మహిళా వృద్యాప్య ఆశ్రమం (రుద్రమ దేవి మహిళా సొసైటీ) ఈ నెల 7 వ తేదీన మంత్రులు దనసిరి సీతక్క,కొండాసురేఖ చేతుల మీదుగా ప్రారంభం కాబోతుంది.ఈకార్యక్రమానికి ప్రజలు,కోమటిరెడ్డి అభిమానులకు %ఎ% పౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి సాదర ఆహ్వానం పలుకుతున్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి...

**రాజపేట రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.....**

రాజపేట, మార్చి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గంలో ఇటీవల వడగళ్ల వానలు ఎక్కువ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి పంట నష్టపరిహారంను ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకున్న బ్యాంకర్ల ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన రాజాపేట రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడారు. గతంలో వడగండ్ల వల్ల పదివేల ఎకరాల పంట నష్టం జరిగిందని మంత్రి చెప్పారు. వారందరికీ పరిహారమందేలా చూడాలన్నారు.కేవలం ఆలేరు, భువనగిరి నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వానలు అధికంగా ఉంటాయని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. రాజాపేట రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాల అవగాహనపై అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ అవసరమైన సహాయాన్ని అధికారులు చేపట్టాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రైతు వేదికల లక్ష్యాలను నెరవేర్చే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతులు నాటు వేసి సమయం నుండి కోత కోసి పంటను విక్రయించే వరకు అధికారులు రైతు వేదికలలో అవసరమైన సమావేశాలు వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని, సంబంధిత అనుబంధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అండగా ఉండాలన్నారు. వరి పంట కాకుండా ఇతర పంటలకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో సరైన వర్షాలు లేని కారణంగా వచ్చే వేసవికాలంలో తాగు, సాగునీటి ఎద్దడి రానుందని, అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి కోసం బోర్లు వేయొద్దని ఉత్తర్వ విషయంలో తగు నిర్ణయాలు తీసుకొని అవసరమైతే కొత్త బోర్లను



వేయాలన్నారు. జియాలజీ డిపార్ట్మెంట్ అధికారుల సలహాలు సూచనలతో ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదికలు రైతుల ప్రయోజనం కోసం కొనసాగనున్నాయని తెలిపారు.ఈకార్యక్రమం లో, యాదగిరిగుట్ట సెక్టర్ పరిధిలోని రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, మోటకొండూరు మండలాల వ్యవసాయ అధికారులు ఏఈవోలు పాల్గొన్నారు. ఏడిఏ పద్మావతి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, ఏవో మాధవి, యాదగిరిగుట్ట ఏవో రాజేష్, మోట కొండూరు సుజాత తుర్కపల్లి దుర్గేశ్వరి, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, ఏఈఓ లు ప్రిణీత, వినీత, అంజయ్య, భవ్యత, తహసీల్దార్ దామోదర్, రైతులు నాయకులు ఠాగూర్ శైలేందర్ సింగ్, నమిల మహేందర్ గౌడ్, బుడిగే పెంటయ్య గౌడ్, సిల్వేరు బాలరాజుగౌడ్, నమిల కేదారి, ఐరేని నవీన్ కుమార్, చంద్రారెడ్డి, నాగిర్తి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని సత్కరించారు.

## విద్యార్థులు పట్టుదల తో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**-గ్రీన్ వుడ్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

విద్యార్థులు పట్టుదల తో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.మండలంలోని వడ్లకొండ గ్రామంలో గ్రీన్ వుడ్ హై స్కూల్ లో బుధవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే పల్లాకు పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో ఘనంగా

స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పల్లా మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు బాగా ఆకర్షితుల వుతున్నారని,ఈ నెల రోజులు పరీక్షల సమయంలో టీవీ లు, సినిమాలు,ఫంక్షన్ లు,సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు.జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే మంచి ఉద్యోగం సంపాదించుకోవాలంటే ఇంగ్లీష్ కమ్యూనేకేషన్ పై తప్పకుండా పట్టు సంపాదించాలన్నారు.మన దగ్గర పట్టుదల ఉంటే ఏ ఉద్యోగం అయినా సాధించగలం అని,విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివి వారి బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# సేవారత్న పురస్కారం అందుకున్న ఊటుకూరు రంగారావు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

మేడ్చల్ జిల్లా కొంపల్లి లో నివాసం ఉంటున్న సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో లెక్కల మాస్టర్ గా పేరొంది ఎంతోమంది విద్యార్థులను గణిత శాస్త్రంలో తనదైన శైలిలో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఊటుకూరు రంగారావు గణిత శాస్త్రం పై ఎంతపట్టున్నా తెలుగు భాష పై తెలుగు కవిత్వం పై తనకున్న ప్రేమను తన కవితల రూపంలో పాటల రూపంలో ప్రజా నికానికి తెలియజేస్తూ వివిధ పత్రికలకు ప్రజలకు చేరేలా చైతన్యతమైన కవిత్వాలను చేరవేస్తూ తెలుగు భాషకు పూర్వవైభవం తేవాలన్న తన ఆలోచనలకు, తన కృషికి కవిత ఆ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు కవి శేఖరా బిరుదును పొందడం జరిగింది

తెలుగువెలుగు సాహిత్యవేదిక స్థాపితమై దిగ్విజయంగా 1000 రోజులు(5సంవత్సరాలు)పూర్తిచేసుకున్న సందర్భంగా తెలుగు సాహిత్య రంగంలో విశిష్ట సేవలను గుర్తించి సేవారత్న పురస్కారం బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగంలో తనను గుర్తించి తెలుగు భాషకు గౌరవాన్ని తెస్తూ తెలుగు భాషాబిభివృద్ధికి కృషి చేస్తున్న తెలుగు వెలుగు సాహిత్య వేదికకు,అధ్యక్షులు పి ఆర్ ఎస్ ఎస్ ఎన్. మూర్తి కి కృతజ్ఞతలు తెలియజేశారు.తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని చాటేలా తెలుగు భాషను నిలవాలని ఆయన కోరారు.




## ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తుదారులకు రసీదులు ఇవ్వాలి



**ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ**

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

ప్రజా పాలన సేవా కేంద్రాలలో ప్రజల దరఖాస్తులను ఆన్లైన్ చేసి రసీదులు ఇవ్వాలని హుజూర్ నగర్ ఆర్డీఓ గా బుధవారం బాధ్యతలు చేపట్టిన వి శ్రీనివాసులు కి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం మహోన్నతలక్ష్యాన్నిప్రభుత్వాధికారులు అమలు చేయాలని జనవరి 28 నుండి ఫిబ్రవరి 6 వరకు ప్రజల నుండి రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తులలో గృహలక్ష్మి మహాలక్ష్మి పథకాలలో తప్పులను సరి చేసేందుకు లబ్ధిదారులకు మరో అవకాశం ఇస్తూ మున్సిపాలిటీలలో మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు ప్రారంభించిందని కానీ సూర్యాపేట జిల్లాలో కొన్నిచోట్ల ముఖ్యంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో అధికారులు ప్రజలనుండి దరఖాస్తులు మాత్రం తీసుకుంటున్నారే తప్పా వాటిని ఆన్లైన్ చేసి రసీదులు మాత్రం ఇవ్వటం లేదని తద్వారా ప్రజలు అయోమయానికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీటీసీ సాయిని ఝాన్సీ

పెద్దవంగర మార్చ్ 6(ప్రజా గొంతుక ):



పెద్దవంగర మండలంలోని వద్దెకొత్తపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు పనులకు స్థానిక ఎంపీటీసీ సాయిని ఝాన్సీ శంకుస్థాపన చేశారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వద్దేకొత్తపల్లి గ్రామానికి అంతర్గత సిసి రోడ్ల కోసం 15 లక్షల రూపాయలను మంజూరు చేయగా, బుధవారం మాజీ సర్పంచ్ ప్రవీణ్ రావుతో కలిసి స్థానిక ఎంపిటిసి సాయిని ఝాన్సీ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి ఆధ్వర్యంలో వద్దెకొత్తపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు పోదామని,రానున్న రోజులలో సిసి రోడ్డు లేని కాలనీ ఉండోద్దనే లక్ష్యంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కేశబోయిన రామరాజు,దంతలపల్లి జనార్ధన్, కుమ్మరి రామ్మూర్తి, సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్,దండుగల ఎల్లయ్య, చట్టు యాకన్నా,పాక అనిల్ కుమార్,కిరణ్ చారి, దూదేకుల సైదులు,తురక భాస్కర్,వెల్మ బీరన్న,బొల్లు సతీష్,పరశురాములు,కొంతం స్వామి,బొల్లు మధు,అజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మహా శక్తి స్వరూపిణీ!!

**దేశ ఖ్యాతిలో మహిళల పాత్ర కీలకం**
**మోడీ నారీ "శక్తి వందన్" ప్రపంచ దేశాలకి ఆదర్శం**
**రామగుండంలో "కలర్ ఫుల్"గా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**
**బిజెపి ప్రభుత్వంలో మహిళల ఆర్థిక అభివృద్ధి అమోఘం**
**భారతీయ స్త్రీలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం**
**కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి మహిళా నాయకురాలు**



**ప్రజా గొంతుక /గోదావరిఖని ప్రతినిధి:**
మహిళ మహా శక్తి స్వరూపిణీ అని రామగుండం బిజెపి మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నారీ శక్తివందన్ కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ చేశారు. వందల సంఖ్యలో పాల్గొన్న మహిళలతో కలిసి మోదీ వాఖ్యానం శ్రద్ధగా గమనించారు. అనంతరం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వేడుకలను కేక్ కట్ చేసి ప్రారంభించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నోరంగాల్లో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలనికి అనుకూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అర్థ భాగమైన మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటిపడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రధాని మోదీ.. మహిళా సంఘాలకు రుణ సౌకర్యం, మహిళలకు ప్రత్యేక పథకాలు అమలు పరుస్తున్న తీరును క్షేత్రస్థాయిలో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళ "సక్సెస్ క్రియేటర్" కావాలి అని పిలుపునిచ్చారు. భారతీయ స్త్రీలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం దక్కింది అని సంతోషం వ్యక్తం చేశారు. వేడుకలలో మహిళలు వివిధ "ఫన్ గేమ్స్"లలో పోటీ చేసి బహుమతులను గెలుచుకున్నారు. ఫ్యాషన్ షోలో తమ వస్త్రధారణతో పలువురిని ఆకట్టుకున్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడే విధంగా చీరకట్టు, బొట్టు, నడక, నడవడిక విధానంతో కార్యక్రమాన్ని హైలైట్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మెరుగు హనుమంతు గౌడ్ , వడ్డేపల్లి రాంచందర్, పెద్దపల్లి రవీందర్, చంద్రశేఖర్, తోట కుమారస్వామి, బొడకుంట జనార్ధన్.. బాణాల స్వామి, కొమ్మల స్వామి, రవి చరణ్, మహావాది రామన్న, నవీన్ గౌడ్, పైతరి రాజు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళకు విద్యతోనే సమూల మార్పులు ,మున్సిప్ కోర్టు

## -జడ్జి ప్రియాంక.




**ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్**
మహిళకు విద్యతోనే సమూల మార్పులు వస్తాయాని సుల్తానాబాద్ మున్సిప్ కోర్టు జడ్జి ప్రియాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచమహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ మహిళకు విద్యతోనే సమూల మార్పులు సంభవిస్తాయని, విద్య ఆర్థిక స్వేచ్ఛతో పాటు కుటుంబంలో సముచిత స్థానం సభ్యులు అందిస్తారని, అక్షరాస్యత ఉన్న మహిళకుటుంబాన్ని మార్గదర్శకంగా నిలుపుతుందని కొనియాడారు. పురుషులతో సమానంగా అన్నిరంగాలలో మహిళలు రాణిస్తూ గుర్తింపును తీసుకొని వస్తున్నారని తెలిపారు. విద్య, ఆర్థికఅంశాలలో మహిళలను సమానంగా చూడాలని, మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని,దానితోనే మిగిలిన రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఏజీపే తిరుపతిరెడ్డి, బార్ అసోసియేషన్ చైర్మన్ బాలకృష్ణ ప్రసాద్, హెచ్ఎం విజయ్ రావు.ఉపాధ్యాయులు, న్యాయవాదులు సిబ్బంది ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు సహాయం







**-ఘనంగా ఐవిఎఫ్**
**జిల్లా యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు**

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్ జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేపించి, శాలువలతో సత్కరించి,బిఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడు నిరుపేద కుటుంబాలకు సహాయం అందించడంలో ముందుంటానని, తన జన్మదిన వేడుకల సందర్భంగా ఓ నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించడం లోనే అసలైన సంతోషం ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జావీద్, పట్టణ అధ్యక్షుడు గంధముల నరేందర్, సందీప్ గౌడ్, అనిల్ రెడ్డి, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు నీళ్ల తోట్లు ఏర్పాటు చేయండి



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**
పీపల్ పహాడ్ గ్రామంలో గతంలో మేకలకు, గోర్లకు పశువులకు మూగజీవాల కోసం నీళ్ళతొట్టిలను నిర్మించారు.కాలక్రమేణా. రెండు నీళ్ళ తొట్లు కూలిపోయి కనుమరుగై.పోయాయి.మూగ జీవాలకు నీళ్ళు లేక తల్లడిల్లి పోతున్నాయి.కావున గ్రామ పంచాయతీ వారు వెంటనే మూగజీవాల కోసం మంచినీళ్ల తొట్లను వెంటనే నిర్మించాలని అర్టిఐ రక్షక్ టీం సభ్యులు రోషనగారి అంజయ్య,యాదయ్య,జీన్నమొని బగ్గరాములు ఈ సమస్యను వెంటే పరిష్కరించాలని కోరారు

# తెల్లం వెంకట్రావు నోరు అదుపులో పెట్టుకోవాలి



**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**
భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నోరు అదుపులో పెట్టుకోవాలని, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను విమర్శిస్తే సహించేది లేదని దుమ్ముగూడెం మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య పై తెల్లం వెంకట్రావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా లక్ష్మీనగరం గ్రామంలోని ఎస్బిఐ బ్యాంకు కూడలి నందు బుధవారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని ఏ విధంగానూ అభివృద్ధి చేయలేదు అనడం భావ్యం కాదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు ఎమ్మెల్సీలు, ఒక ఇన్చార్జి మంత్రి, ఒక ఎంపీ ఉండి భద్రాచలం నియోజకవర్గాన్ని మీరు ఏం అభివృద్ధి చేశారో చూపించాలని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, జిల్లా కిసాన్ సెల్ వైస్ చైర్మన్ దర్శి సాంబశివరావు, , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక వెంకటరమణ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, తోటమల్ల సుధాకర్,గుమ్మడి శ్రీను,కుర్సం మారయ్య రమేష్,వెంకయ్య చౌదరి,మద్ది సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సభా సంఘానికి స్వాగతం పలికిన జువ్వాడి బ్రదర్స్



**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**
కోరుట్ల నియోజకవర్గం పరిధిలో మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గల చక్కర కర్మాగారాన్ని గత ప్రభుత్వం అట్టి మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని బుధవారం సభా సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి కోరుట్ల పట్టణంలో పూల బొకేలు అందజేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు జువ్వాడ కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం మ్యాకల నర్సయ్య గడ్డం వెంకటేశ్ శంకర్ గౌడ్ సంగ లింగం శ్రీరాముల అమరేందర్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ నజ్జు ఏంబరి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన కోరుట్ల సి.ఐ నీ మర్యాద పూర్వకంగా కలిసిన బి.అర్. ఎస్ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ బాబును బుధవారం రోజున బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా తో సన్మానం ,స్వీట్స్ తినిపించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,మండల పార్టీ ఉపాధ్యక్షులు, కల్లూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు తెలంగాణ ఓటరు సంకల్ప పత్రాల అందజేత



ప్రజా గొంతుక గద్వాల టౌన్..........

గద్వాల పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు బుధవారం నాడు గద్వాల మండల వనరుల కేంద్రం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎ. శ్రీనివాసులు, ఎం ఐ ఎస్ వినోద్ కుమార్ లు తెలంగాణ ఓటరు సంకల్ప పత్రములను అందజేశారు. మండల విద్యాధికారి జి. సురేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బురద పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల , మోమిన్ మహల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంబి మొహల్లా ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పూడూరు, జడ్.పి.హెచ్.ఎస్ అనంతపురం, జడ్పీహెచ్ఎస్ కొండపల్లి, జడ్పీహెచ్ఎస్ కాకులారం, జడ్పీహెచ్ఎస్ జమ్మిచెడు, జడ్పీహెచ్ఎస్ శెట్టి ఆత్మకూర్, జడ్.పి.హెచ్.ఎస్ దౌదర్పల్లి తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలంగాణ ఓటర్ సంకల్ప పత్రాలను అందజేశారు. ఈ ఓటర్ సంకల్ప పత్రాలను తమ తమ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందజేస్తారు. ఓటర్ సంకల్ప పత్రాలను పొందిన విద్యార్థులు ఈ ఓటరు సంకల్ప పత్రములను తమ తమ కుటుంబాల్లోని ఓటర్లు అయిన తల్లిదండ్రులు, సంరక్షకుల ఆమోద సంతకాన్ని చేయించిన తర్వాత వారు తిరిగి తమ తమ పాఠశాలలప్రధాన ఉపాధ్యాయులకు ఈ పత్రాలను అందజేయాల్సి ఉంటుంది. మొత్తం 13 పాఠశాలలకు ఈ పత్రాలను బుధవారం అందజేయడం జరిగిందని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎ. శ్రీనివాసులు తెలియజేశారు.

## విష జ్వరాలతో బాధపడుతున్న ఇబ్రహింపేట గ్రామ ప్రజలకు మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసిన, ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం / ఇబ్రాహింపేట

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ నందు ఇబ్రహీంపేట గ్రామంలో తీవ్ర జ్వరాలు ఒళ్ళు నొప్పులతో ఇబ్బందులు పడుతున్న గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబంలో ఒకరిద్దరికి చోప్పున జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసికంగా ,మరియు ఆర్థికంగా , కరువులో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం తెలుసుకొని హాలియా మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి , మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది అందుకుగాను ఇబ్రహీంపేట గ్రామ ప్రజలకి,గ్రామంలోనే డాక్టర్ల పర్యవేక్షణలో రక్త పరీక్షలు మరియు కొంతమంది దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారికి అలాగే జ్వరాలతో ఒళ్ళు నొప్పులతో ఇబ్బంది పడుతున్న పేషెంట్లకు అవసరమగు మెడిసిన్లు గ్రామంలోనివ్వడం గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నారు, ఇలాంటి అవకాశాన్ని కల్పించినందుకు రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డికి ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో గ్రామాలలో సంబరాలు..!

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



కాంగ్రెస్ సంక్షేమ పథకాలు పోచన్నపేట గ్రామంలో సంబరం తెచ్చింది. జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ కి డి. సి. సి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డీ చిత్రపటాలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అకిరెడ్డి శ్రీదర్, యూత్ అధ్యక్షుడు శ్రీపతి అనిల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు, ఉచిత కరెంట్ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు ఈ పథకాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు చెప్పిన విధంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించి పేద ప్రజలకు అండగా ఈ పథకాలు నిలిచాయని కొనియాడారు . రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి పోచన్నపేట గ్రామం నుండి కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యాకర్తలు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఛైర్మన్ ను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి

భువనగిరి మార్చి 6 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:



మానేపల్లి హిల్స్ లో నిర్మించిన వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని.. భువనగిరి బైపాస్ లోని న్యూవివేర హెూటల్ లో వద్ద ఇటీవల ఎన్నికైన మోత్కుర్ మున్సిపల్ ఛైర్మన్ గుర్రం కవితా లక్ష్మీ నర్సింహారెడ్డి, మరియు ఇతర కౌన్సిలర్లు కలిసారు. తనను కలిసిన ఛైర్మన్ మరియు ఇతర పాలకమండలిని మంత్రి అభినందించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని భరోసా ఇచ్చారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కష్టపడి పనిచేయాలని రాజకీయ ప్రయాణంలో అంతిమ ఫలితం ప్రజల హృదయాల్లో నిలిచిపోవడమేనని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాశ్రేయస్సు కోసం వినియోగించాలని ఛైర్మన్ కు సూచించారు. రానున్నది ఎన్నికల సమయమని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీని వారికి చేరువ చేయాలని మార్గనిర్ధేశనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డితో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్ అందించిన మంత్రి.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

బుదవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీ లో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది.

సఫాయి నగర్ లో నివాసం ఉంటున్న జన్ను స్వరూప సర్వీస్ కనెక్షన్ నెం: 10701-03583 వినియో గించిన యూనిట్లు: 128, మొత్తం: రూ 608 రూపాయలు, %దీ% కొముర్షెజ్సర్వీస్ కనెక్షన్ నెం: 10701-02038

వినియోగించిన యూనిట్లు: 60

మొత్తం: రూ 233 రూపాయలు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ ఈ మల్చుర్, డి ఈ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెల్ల చిన్నారెడ్డికి ఘన స్వాగతం పలికిన వనపర్తి జిల్లా ప్రజలు





గజమాలతో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుకు దినపత్రిక

వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం పద్మావతి గార్డెన్లో జరిగిన జిల్లాల చిన్న రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా జిల్లల చిన్నారెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణ ప్రజలు చిన్నారెడ్డి వర్గ ప్రజలు బుద్ధారం గుడిలో ఉత్తరం గండిలోని ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్న చిన్నారెడ్డి భారీ ఎత్తున ర్యాలీతోనా వనపర్తి లోని పట్టణ ప్రజలను పురవీధుల గుండా ఆయన ర్యాలీ కొనసాగింది, అనంతరం నాగవరం గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చిన్నారెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆయన అనుచర వర్గం ఎవరు కూడా హాజరు కాలేదు, ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తనకు టికెట్ ఇవ్వకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ప్రణాళిక సంఘం నియమిస్తూ ప్రజావాణి కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రతినిధిగా మరొక బాధ్యతను అప్పజెప్పిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఏది ఏమైనా కూడా రాజకీయాలను గురించి మాట్లాడకుండా వర్గ పోరు వర్గ విభేదాలు వనపర్తి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సంగతి చెప్పకుండా పరోక్షంగా ఆయన నిప్పులు చెరిగారు, వనపర్తి జిల్లా అభివృద్ధి తన లక్ష్యంగా నిజాయితీగా పనిచేస్తున్నానని ఈ సందర్భంగా చిన్నారెడ్డి పేర్కొన్నారు, ఎవ్వరిని ఆరోపణలు చేసినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు, దాదాపు రెండు గంటలు జరిగిన చిన్నారెడ్డి ప్రసంగం అందరినీ ఆకట్టుకున్నది, ఒక సీనియర్ మంత్రిగా ఎమ్మెల్యేగా మచ్చలేని నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం దృష్టిలో తన పేరు ఉన్నట్లు కూడా ఆయన స్పష్టంగా పేర్కొన్నారు, ఎవ్వరెన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడ్డ కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్రాండ్ లో నాలుగు గ్యారెంటీలు పూర్తి చేసినట్టు చెప్పారు, మిగతా గ్యారెంటీ పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని అందరూ లేలాండ్ సందేశ లేదని చెప్పారు, ఈనెల 15 తారీకు లోపల ప్రతి రైతుకు రైతుబంధు డబ్బులు జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలను తప్పకుండా చేస్తామని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# పలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





బుధవారం రోజున సుల్తానాబాద్ మండలం, కాట్నపల్లి గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్సింగ్ లో పాల్గొని రైతుల పంటల విషయం, అవలింబించాల్సిన నూతన పద్ధతులను, రైతుల సమస్యలను వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు .

బాల సదనమ్ (బాలికల) భవనన్ని శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని సినీ మల్టిపెక్స్ సమీపంలో నూతన “బాల సదనమ్ (బాలికల) భవనన్ని మిషన్ వత్యల్య ? 134.93 లక్షల రూపాయల నిధులతో శంఖుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .

ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ , సుల్తానాబాద్ పట్టణంలో బాల సదనమ్ బాలికల భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎవరైతే తల్లితండ్రులు లేనట్టువంటి అనాధలు అయినా 6 సంవత్సరాలనుండి 18 సంవత్సరాల వరకు చిన్న పిల్లల కోసం ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ భవనని నిర్మించడం జరుగుతుంది. దాదాపు 12 సంవత్సరాల పాటు ఆ పిల్లలకు రెసిడెన్సీ తో పాటు చదువుకునే విధంగా అన్ని సౌకర్యలతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు, సుల్తానాబాద్ జడ్పీటీసీ మినుపాల స్వర్ప రాణి ప్రకాష్ రావు, రైతులు, సంబంధిత శాఖ ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మి రాజమల్లు , ఎంపీపీ బాలాజీ రావు , మున్సిపల్ వైస్ ఛైర్మన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రావు ,అన్నయ్య గౌడ్ , సాయిరి మహేందర్ ,రవి ,అబ్బయ్య గౌడ్ ,చిలుక సతీష్ , తదితరులు పాల్గొన్నారు..

ప్రజా గొంతుక
గురువారం 7 మార్చి 2024

# కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి పై పూర్తి స్థాయి విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి

## ప్రజా సంఘాల డిమాండ్

గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

ప్రజా గొంతుక,పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

ప్రజాసంఘాల నాయకులు బొంరాస్ పేట్ మండలం ముడుమామిళ్ల తండా కు వెళ్లి దశరథ్ నాయక్ ను పరామర్శించిన ప్రజా సంఘ నాయకులు,ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ,కొడంగల్ నియోజకవర్గంలో గత ఫిబ్రవరి 15 న గిరిజనుల లంబాడీల ఆరద్యా దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవంలో గిరిజనులు డీజే లతో కొడంగల్ పట్టణంలో ర్యాలీతో సేవాలాల్ మహారాజ్ గారి జయంతి శోభాయాత్రను నిర్వహించడం జరిగింది.అందులో కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి డీజే లకు పరిమిషన్ తీసుకున్నారా అని చెప్పి ర్యాలీ ఆపి గిరిజనులతో వాగ్వాదానికి దిగారు. ఇరు వర్గాల మధ్య తోపులటా జరిగింది.డీజే లను ఆపి సేవాలాల్ మహారాజ్ యొక్క భోగ్ బండార్ కార్యక్రమం వరకు వెళ్లి జయంతి కార్యక్రమం ను నిర్వహించి వెళ్లి పోయారు.గిరిజనులు తర్వాత కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి దశరథ్ నాయక్, మరియు,నిలేష్, కిరణ్, గోపాల్, గోపాల్ నాయక్, ల పై పోలీసులలో దుర్భాషలాడారని కేసు నమోదు చేశారు. కేసు నమోదైన గిరిజన యువకులను ఫిబ్రవరి 25న %వా×% ఫోన్ చేసి పోలీస్ స్టేషను కు పిల్చి నాకు టైం లేదు అని చెప్పి మూడు నాలుగు రోజులు తిప్పుకొని మార్చి 2 నాడు మళ్లీ పోలీస్ స్టేషన్ కు రావాలని ఎస్సై మళ్ళీ దశరత్ నాయక్ ను మరియు వారి స్నేహితులను కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి పిలిచారు. ఎస్సై మరియు ఇద్దరు కానిస్టేబుళ్లు కలిసి పోలీస్ స్టేషన్లో దశరథ్, నీలేష్,కిరణ్ లను విచక్షణ రహితంగా కొట్టినారు.కాళ్లపై,చేతులకు నడుముపై ఘోరంగా కొట్టినారు. ఈ విషయాన్ని పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డికి బాధితుడు ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎలాంటి చర్యలు విచారణ చేయలేదన్నారు.

గిరిజన యువకులు చట్టాల్ని ఉల్లంఘించిన, మరియు ఏదైనా పొరపాటు చేసినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కానీ పోలీస్ లు మానవ హక్కులను ఉల్లంఘించే చర్యలు పాల్పడారాదని అన్నారు,అందుకని గిరిజన యువకులను కొట్టిన ఘటనపై జిల్లా ఎస్పీ గారు పరిగి డీఎస్పీ తో కాకుండ జిల్లా అడషనల్ ఎస్పీ లేదా వేరే సబ్ డివిజన్ అధికారులు



తో ఎస్సైపై పూర్తిస్థాయి విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సంఘాలు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.దశరథ్,

వారి స్నేహితులపై అక్రమంగా పెట్టిన కేసును ఎత్తివేయాలి దశరథ్ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి, కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి పై మరియు ఇద్దరు కానిస్టేబుల్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని ప్రజాసంఘాలు పిలుపునివ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాల కార్యదర్శి ఎం వెంకటయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి కొత్తూరు చంద్రయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు కే లక్ష్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం కొడంగల్ తాలూకా అధ్యక్షులు, రమేష్ బాబు, భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, రతన్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం, అధ్యక్షులు కొత్తూరు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వాణిజ్యపరమైన ఆస్తులకు సంబంధించిన పన్నుల వసూళ్లను 100% పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్.....

ప్రజా గొంతుక దినపత్రిక



వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంజిత్ గంగ్వార్ తెలిపారు బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు. ఇంజనీర్లతో బేటి అయ్యారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రసంగిస్తూ అన్ని మున్సిపాలిటీలలో వాణిజ్య భవనాలు. ఆస్తులను గుర్తించి పన్ను వసూలు 100% పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లు అలసత్వం వహించ వద్దని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి లభ్యతను నిర్ధారించుకొని అందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా మునిసిపాలిటీలలో బస్టాండ్లు. ఇతర రద్దీ ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మునిసిపాలిటీ పార్కులలో పక్షులు. ఇతర మూగజీవుల కోసం నీటి కుంటల ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో అవసరమైన చోట్ల ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మునిసిపాలిటీ వార్డులలో పాగి%శీ%గ్ చేయాలని ఆదేశించారు చిత్రంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్. వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్. సహా పెబ్బేరు. కొత్తకోట. ఆత్మకూరు. అమరచింత. మున్సిపాల్ కమిషనర్లు. డి ఈ లు. ఏఈలు. అధికారులకు ఆయన ఆదేశించారు.

## వృద్ధుల ఆశ్రమం పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని పసరమడ్ల రోడ్డు నందు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వృద్ధాశ్రమాన్ని(రుద్రమ దేవి ఓల్డ్ ఏజ్ హెూం సొసైటీ) ని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమం వసతులు,ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురించి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు.మార్చి 7న తెలంగాణ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణం,రెవెన్యూ శాఖ

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ,శిశు సంక్షేమం,గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,కోమటిరెడ్డి రాజగోపాల్, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ ఈ హెూంను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ మేరకు డిపార్ట్మెంట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ డిసేబులిటీస్,సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్జెండర్స్ కార్యాలయం నుంచి వచ్చిన డైరెక్టర్ శైలజ,ఏడీ రాజేందర్ జిల్లా కలెక్టర్ తో వృద్ధాశ్రమం ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జె.జయంతి,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

మండల పరిధిలోని మారాయిగూడెం నారాయణరావుపేట గ్రామపంచాయతీల సరిహద్దులలో గుర్రాల బైలు గ్రామ శివారులో అక్రమంగా మట్టి తోలకారులు నిర్వహిస్తున్న రెండు జెసిబి లు, మూడు ట్రాక్టర్లను మండల తాసిల్దార్ చంద్రశేఖర్ పట్టుకున్నారు. అక్రమంగా మట్టి తోలకాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ ఆ ప్రాంతంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ రెండు జెసిబి లు, మూడు ట్రాక్టర్లను లక్ష్మీనగరంలోని తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ దాడుల్లో తాసిల్దార్ తో పాటుగా గిర్దావర్లు ఆదినారాయణ,లక్ష్మయ్య, తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గొర్రెల కాపరి మృతి




ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం జీలకుంట గ్రామ శివారులో మక్క జొన్న పంటను అడవి పందుల నుండి కాపాడుకోవడం కోసం ఒక రైతు తన పంట చేను చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చారు. ప్రమాద వశాత్తు విద్యుత్ తీగలను తాకి గొర్రెల కాపరి మృతి చెందారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోగల ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన గొర్ల కాపరి కొమ్ము కొమరయ్య యాదవ్ (60) బతుకు తెరువు కోసం మూగజీవాలను మేపుకుంటూ గత పది రోజుల క్రితం నలుగురు మిత్రులతో కలిసి తన బంధువుల గ్రామమైన జీలకుంటలో విడిది చేశారు.

గత నాలుగు రోజుల నుండి జీలకుంట గ్రామంలో ఓ రైతు పత్తి చేనులో మంద పెడుతూ బుధవారం ఉదయం లేచి కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం చేను వద్దకు వెళ్లగా విద్యుత్ తీగలు తగిలి కొమరయ్య మృత్యువాత పడ్డారు.

స్థానిక రైతు బంగారు కొమురయ్య అడవి పందుల బారి నుండి తన మొక్కజొన్న చేను రక్షించుకోవడం కోసం చట్ట విరుద్ధంగా ఏర్పాటుచేసిన విద్యుత్ వైర్ల కారణంగా ఈ మరణం జరిగినట్టు తెలుస్తుంది.

మృతుడు కొమురయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. బతుకుతెరువు కోసం వలస వచ్చి మృత్యువాత పడిన కొమురయ్య ను చూసి బంధువులు గ్రామస్తులు విలపించారు.

ప్రమాద వార్త తెలిసిన వెంటనే స్థానిక పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సుబ్బారెడ్డి కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొన్నారు. ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## 20 వేల కోట్ల ప్రజల సొమ్ము దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విలేకరు సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయడం సరి కాదు

లిపరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిలిపరిగి బస్ స్టాండ్ దగ్గర ఎర్పాటు చేసిన ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూళ్లు చేయడం నిరసిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని వెంటనే ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలనీ డిమాండ్ చేస్తూ,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి అధ్వర్యంలో ధర్నా,చేపట్టడం జరిగింది,

గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితం చేస్తా దానిపైన డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క కూడా ప్రస్తావించడం జరిగింది, ప్రజలను మోసం చేసే హామీలు సారి కాదు , అని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలియజేశారు, ప్రజలకు ఎల్ ఆర్ ఎస్ ను వెంటనే ఉచితం చేయాలని ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తెలియజేసారు, తెలంగాణ ప్రజల కోసం , పరిగి ప్రాంత ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందు ఉండి ప్రజల సమస్యల పైన పోరాడతానని మహేష్ రెడ్డి తెలియజేశారు, ఈ సందర్భంగా

కార్యకర్తలు , నాయకులు అభిమానులు, అదైర్య పడొద్దు , మిమ్మల్ని కంటికి రెప్పల కపడుకుంటనని , మీకు ఎల్లప్పుడూ మీ వెంటే నేనూ ఉంటాను అని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జడ్పిటిసి హరిప్రియ ప్రవీన్ రెడ్డి ఏఎంసి మాజీ ఛైర్మన్అంతి గారి సురేందర్ కుమార్ ఎంపీపీ అరవింద్ పంతులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్లు గ్రామాల మాజీ సర్పంచులు గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయకులు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## కత్తెరసాల మల్లన్న స్వామి జాతర మహెూత్సవంలో...



## - ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం, కనగర్తి గ్రామంలో స్వయంబు వెలిసిన కత్తెరసాల మల్లన్న స్వామి యాదవుల ఆరాధ్య దైవమైన కత్తెరసాల మల్లన్న స్వామి జాతర మహెూత్సవం ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి పెద్దపట్నం వేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు కత్తెరసాల మల్లన్న స్వామి పెద్దపట్నం మహెూత్సవ%శీ% కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్జన్న మాట్లాడుతూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ అభివృద్ధి చెందాలని వారు స్వామివారిని కోరుకున్నాను ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి సారమ్మ రాజయ్య మాజీ సర్పంచ్ లు పుప్పాల శంకర్ మూల ఉమామహేశ్వరి కొత్త రెడ్డి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనాన్ని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకుల చర్యలను బిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోతుకూరి శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు దిష్టిబొమ్మ తగలబెట్టడం సిగ్గుమాలిన చర్య ఆని అన్నారు.భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు కట్టుబడి ఉన్నారని, ఇది నచ్చని కాంగ్రెస్ నాయకులు మా ఎమ్మెల్యే మీద అవాకులు చావాకులు పేలడం అర్థరహితమని అన్నారు. భద్రాచలం అభివృద్ధి నిధుల కొరకు ముఖ్యమంత్రిని కలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.పొదెం వీరయ్య ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండి, భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేనందువలన ప్రజలు తిరస్కరించి డాక్టర్ తెల్లం వెంకట్రావు ని గెలిపించుకోవడం జరిగిందని,దాంట్లో భాగంగానే డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు భద్రాచలం అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రి ని స్థానిక మంత్రులను కలిసి భద్రాచలం నియోజకవర్గం కి నిధులు తీసుకురావడానికి చేసిన ప్రయత్నమే తప్ప, వాళ్ళు ఊహించిన రీతిగా ఏమీ లేదని అన్నారు. గిరిజన ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అగ్రవర్ణ నాయకులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని పోలీస్ వారిని డిమాండ్ చేశారు.

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు..!

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం





జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వల్లాల సత్యం కు కొడవ టూర్ ఉత్సవ కమిటీ డైరెక్టర్లలో స్థానం కల్పించినందుకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ నగర్ గ్రామం ను గుర్తించి ఈరోజు స్థానం కల్పించినందుకు, రానున్న రోజుల్లో రాబోయే ఎన్నికలలో గోపాల్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారీ మెజార్టీ తో గెలుపు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. గత అసెంబ్లీ ఎమ్మెల్యే ఎన్నికలలో గోపాల్ నగర్ గ్రామం నుండి 132 ఓట్లు లీడ్ ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికలలో 500 ఓట్లు లీడ్ వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఆరు గ్యారంటీ పథకాలలో నాలుగు పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని, మరో పథకానికి సీఎం శ్రీకారం చుట్టబోతున్నారని పేదవాడి ఇంటికల నెరబోతుందని తెలియజేశారు.

# ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలి

**-పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.**

**ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు : బుదవారం ములుగు ఇంచర్ల గ్రామంలోని యం .ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శభరిష్ , ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా తో కలిసి మంత్రి దనసరి అనసూయ సీతక్క నియోజకవర్గ అభి వృద్ధి కార్యక్రమ సమావేశన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని శాశ్వత అభివృద్ధి పనులకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా ములుగు నియోజకవర్గంలో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందేలా చూడాలని జీతం కోసం పని చేయకుండా ప్రజల కోసం పనిచేస్తే ప్రజలు కలకాలం అధికారులను గుర్తు పెట్టుకుంటారని తెలిపారు. ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడి పించాలంటే అధికారులందరూ ఒక జట్టుగా ఏర్పడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

ఉద్యోగుల వద్దకు ప్రజలు తమ సమస్యలను తెలుపడానికి వచ్చే సమయం లో వారికి ఓపికతో సమాధానం చెప్పి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ప్రజలకు సేవ చేస్తే ప్రజలు అధికారులనే దేవుళ్ళుగా కొలుస్తారని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో చిన్నచిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటి ద్వారా స్థానిక యువతకు మహిళలకు ఉపాధి కల్పించే విధంగా నూతన విధానాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామాలలో అధికారుల తీరు గ్రామాలకు వన్నె తెచ్చేలా ఉండాలని అటవీ అధికారులు ముఖ్యంగా అడవుల వల్ల ప్రజలకు ఎలాంటి లాభాలు చేకూరుతాయో ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం కోసం జిల్లా అధికారులు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేయాలని దాని ద్వారా గ్రామాల సమస్యలపై అధి కారులకు సరైన అవగాహన వస్తుందని అధికారులందరూ ఒకే లక్ష్యంతో పనిలో పోటీపడి పని చేయాలని అన్నారు

నియోజకవర్గంలోపంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామాలలో సిసి రోడ్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ,

డి ఆర్ డి ఓ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించాలని స్వయం సహాయక మహిళా సంఘాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

ములుగు జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో ధరణి గైడ్లైన్స్ ప్రకారం భూ సమస్యలకు పరిష్కారం చూపాలని , కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలల నూతన భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు నూతన భవనాలు విద్యా ర్థులకు అందుబాటులోకి రావాలని నూతన విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలోనే అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తూ నర్సరీ తరగతులను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 40 పాఠశాలలలో డిజిటల్ తరగతులు ప్రారంభించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్యార్థులు దేశానికి మానవ వనరులు కాబట్టి పాఠశాలలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.



మేడారం స్తూపం ప్రాంతంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ములుగు ఏరియా హాస్పిటల్ లో వైద్య సిబ్బంది కొరత ఉందని వాటికి సంబందించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్ ను నియమించే విధంగా చూస్తామని తెలిపారు.

గిరిజనులకు ఐటీడీఏలో అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని నూతన ఐటిడిఏ భవనం కొరకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఏఎన్ఎం , జూనియర్ లెక్చరర్స్ జీతాలు కొంతకాలంగా పెండింగ్ ఉన్నాయని త్వరలోనే జీతాలు చెల్లించే విధంగా చూస్తామని త్వరలోనే ఐటీడీఏ అధికారులతో పూర్తి స్థాయి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ అభివృద్ధి పనుల రూపకల్పన సిద్ధం చేయాలని మంజూరు చేసిన పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధి కోసం 10 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి పనులు జరగాలని ముఖ్యంగా వరదల సమయంలో ధ్వంసం అయిన కొండాయి వంతెన కోసం ప్రభుత్వం శాశ్వతం పరిష్కారం దిశగా ఆలోచించి 9 కోట్ల రూపాయలతో నూతన వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మేడారం జాతర విజయవంతం చేయడంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకంగా ఉందని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ , మహబూబాబాద్ అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు)లెనిన్ వాత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి , ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ములుగు, భూపాలపల్లి, మహబూ బాబాద్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## కత్తెరసాల మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో...

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**ప్రజా గొంతుక ఓదెల :**



ఓదెల మండలం, కనగర్తి గ్రామంలో స్వయంబు వెలిసిన కత్తెరసాల మల్లన్న స్వామి యాదవుల ఆరాధ్య దైవమైన కత్తెరసాల మల్లన్న స్వామి జాతర మహోత్సవం ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి పెద్దపట్నం వేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు కత్తెరసాల మల్లన్న స్వామి పెద్దపట్నం మహోత్సవ%శీ% కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్జన్న మాట్లాడుతూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ అభివృద్ధి చెందాలని వారు స్వామివారిని కోరుకున్నాను ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి సారమ్మ రాజయ్య మాజీ సర్పంచ్ లు పుప్పాల శంకర్ మూల ఉమామహేశ్వరి కొత్త రెడ్డి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

**ప్రజా గొంతుక గద్వాల టౌన్.........**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మేడవరం సంజీవ్ కుమార్ జన్మదినం, అభిజ్ఞనిధి జన్మదినం, సత్య సుహాన్ గౌడ్ జన్మదినం సందర్భంగా అన్నదానం చేశారు. ఈ అన్నదానం నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు



చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర



**కార్మికులను చైతన్యపర్చండి - సింగరేణిని అగ్రస్థానంలో నిలపండి**

**సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్. బలరామ్ పిలుపు**

**ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 6 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సింగరేణి)**

సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు, ఈ సందర్భంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషం గా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీ లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అధికారుల సంఘం నూతన అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ పెద్దినరసింహులు సారధ్యంలో 12 ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. . ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ అన్ని ఏరియాలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ భరోసా - ఎమ్మెల్యే కూనంనేని

### 135 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి

**ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 06/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)**

పేదింటి ఆడపచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసా అని, ఈ పథకానికి మరిన్ని మెరుగులు దిద్ది అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో ఎంపికైన 135 లబ్దిదారులకు రూ.1.35కోట్ల విలువగల చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి కూడా తులం బంగారం అందించేవిదంగా చెర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తుల లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విదంగా చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు, చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు బాదావత్ శాంతి, భూక్యా సోనా, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ కమిషనర్




శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కే సాబీర్ పాషా, 13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల, సిబ్బంది, మున్సిపాలలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులను దూషించిన నాయకుడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జర్నలిస్టులను దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో వీడియోను వైరల్ చేసిన ఒక దళిత నాయకుడి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే - ఐజేయు ప్రతినిధులు పెద్దపల్లి ఎస్సైకి బుధవారం ఫిర్యాదు చేశారు.ఈనెల 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన డప్పు చాటింపు వార్తలను బాగా కవర్ చేయలేదనే అక్కస్సుతో అదే సామాజిక వర్గానికి చెందిన కాంపెల్లి ప్రభాకర్ ఈనెల 5వ తేదీన జర్నలిస్టులను దుర్భాషలాడుతూ మాదిగ చైతన్య వేదిక వాట్స్ ఆప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. ఆ వీడియో క్రమంగా ఇతర గ్రూపుల్లోను వైరల్ అయింది. జర్నలిస్టులను అవమానపరిచే విధంగా తీవ్రంగా దుర్భాషలాడుతూ వీడియో వైరల్ చేసిన నాయకుడిపై, గ్రూప్ అడ్మిన్మపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే-ఐజేయు

జిల్లా శాఖ ఆధ్వర్యంలో దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సి పెల్లి రాజేశం ఎస్సై మల్లేష్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆయన వెంట జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి జక్కని సత్యనారాయణ,పెద్దపల్లి



ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్ర మొగిలి,సాక్షి స్టాఫ్ రిపోర్టర్ గుడ్ల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్,నాగుల మల్యాల శివకోటయ్య చారి,చేగొండ రవికుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండగ గా...

## పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేసిన ఎమ్మెల్యే సతీమణి పావని

ప్రజా గుంతక ఓదెల :

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఆలయంలో ఉదయం బలిహార అన్న దృష్టి కుంభోత్సవం స్థాపిత మంట పారాధన అగ్ని ప్రతిష్ట రుద్రహవనం మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగ నిర్వహించినారు స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి చింతకుంట పావని స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందజేసినారు ఎమ్మెల్యే సతీమణి చింతకుంట పావనికి ఆలయ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు నాయకులు స్వాగతం పలికినారు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు డి.వీరభద్రయ్య తోపాటు వేద పండితుల మధ్యలో కన్నుల పండుగ నిర్వహించినారు భక్తులు సతి సమేతంగా వచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండగ గా తిలకించి స్వామివారి కృపకు పాత్రులైనారు స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో బి సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి స్థానిక ఓదెల ఎంపిటిసి బోడ కుంట లక్ష్మి చిన్న స్వామి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నాయకులు చీకట్ల



మొ%శీ%డయ్య మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్, మూల ఉమామహేశ్వరి, మాజీ ఎంపిటిసి లు బోడ కుంట శంకర్, ఆ రెల్లి సరోజన మొ %శీ%డయ్య,ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య డాక్టర్ సతీష్ బత్తుల రమేష్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ పరిపాటి నరేందర్ రెడ్డి రాపర్తి మల్లేష్ మూడెత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి మాజీ ఉపసర్పంచ్ లు గూగుల్ నిమ్మ గోలి లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు గోపతి సదానందం తీర్థాల వీరయ్య నాగపురి రవి గడి గొప్పుల సంతోష్ గొర్ల శ్రీనివాస్ ఇందుర్తి శ్రీనివాస్ పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి గుగులోత్ లింగేష్ వివిధ పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత ఎల్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేయాలి

### / మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తు దారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం 20 వేల కోట్ల వరకు బారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు.బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేసూ మునుగోడు మెయిన్ సెంటర్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పేరిట 25 లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి 20 వేల కోట్ల వరకు వారి రక్త మాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తుందనీ హామీ ఇచ్చారని అదికారంలోకి రాగానే ప్రజలనుపిడిస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు 6 గ్యారంటిలను ఇచ్చారని కానీ బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పదకాలు కార్యక్రమాలనుకొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ప్రజల నుండి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ కోసం మార్గదర్శకాలురుపొందించినపుడు కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగామాట్లాడినారు.అని ఆయన అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ ఆర్ ఎస్ కార్యక్రమాలలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటన చేయాలని లేకుంటే భవిష్యత్తులో బి అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తిన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిదులు,మాజీ ప్రజా ప్రతినిదులు బి అర్ ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు ఎల్ ఆర్ ఎస్ బాధితులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు



-రోడ్ల మరమ్మతులకు రూ.30కోట్ల చొప్పున ఇస్తాం

- మల్లన్నసాగర్ నుంచి తాగునీరు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

భువనగిరి రూరల్:

ఈ నెల 11వ తేదీన భద్రాచలంలో ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తారు.. ప్రథమ దశలో అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున.. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందజేస్తామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని న్యూవివేరా హోటల్లో మీడియాతో మంత్రి మాట్లాడారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులపై చర్చించామని, జిల్లాలో అదనంగా మరో రూ.200 కోట్లతో గంధమల్ల, బస్వాపూర్ పనులు పూర్తి చేసుకుని మల్లన్నసాగర్ నుంచి తాగునీరు అందిస్తామని తెలిపారు. మరికొన్ని రోడ్లను కూడా మంజూరు చేసుకునే కార్యాచరణలో ఉన్నామని, రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఒకటో తారీఖునే వేతనాలు అందించి మళ్లీ పాత రోజులు తీసుకొచ్చామన్నారు. మూడు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. శాసనసభ్యులు, మంత్రులు ఒక టీముగా ఏర్పడి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఐదు అమలు చేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ప్రకటించామని, వచ్చే నెలలో ఎగ్జామ్ ఉంటుందని తెలిపారు. బస్వాపూర్ ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రధానమంత్రిని కలిసి ట్రిబుల్ ఆర్ రోడ్డుకు సంబంధించి నిధులు అడిగామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎవరికి నష్టం కలగకుండా మార్పులు చేర్పులు చేసుకుంటూ పనులు ప్రారంభిస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోడ్లకు సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.30 కోట్ల చొప్పున ఇస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్ల పనులకు రూ.1150 కోట్లతో టెండర్లను పిలిచామని, రాయగిరి బ్రిడ్జి రోడ్డు పనులు కూడా వేగంగా నడుస్తున్నాయని తెలిపారు. అర్హులైన వాళ్లందరికీ త్వరలో రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మోత్కూరు మున్సిపల్ చైర్మెన్‌కు అభినందనలు

ఇటీవల ఎన్నికైన మోత్కూర్ మున్సిపల్ చైర్మెన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహారెడ్డి, ఇతర కౌన్సిలర్లను మంత్రి కోమటిరెడ్డి అభినందించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్ల ప్పుడూ ఉంటా యని భరోసా ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాశ్రేయస్సు కోసం వినియోగిం చాలని చైర్మెన్‌కు సూచించారు. రానున్నది ఎన్నికల సమయమని ప్రతినిత్యం ప్రజలకు అందు బాటులో ఉండి కాంగ్రెస్ పార్టీని వారికి చేరువ చేయాలన్నారు.